నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 18, జూన్ 2024 పేజీలు: 04



# శ్రీ గణేష్ అను నేను..

# ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్

- హైదరాబాదులో కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన ఏకైక ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను సన్మానించిన పార్టీ పెద్దలు
- ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని మంత్రులను, రాజ్యసభ సభ్యులను, ఎమ్మెల్యేలను ఆహ్వానించిన శ్రీ గణేష్

➤ వివరాలు 02లో..



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎంకి వినతి పత్రం..

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, ఖమ్మం బ్యూరో జూన్ 17:

రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిం దనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూ డా మా ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు మిగతా 2లో..





# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ

- బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

2లో..

# కంటోన్మెంట్ సమస్యలపై ఈటలకు వినతి

- తొమ్మిదేళ్లుగా బోర్డు ఎన్నికలు జరగలేదు, తొలగించిన ఓట్ల నమోదుకు గలమెత్తాలి
- సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కు వినతి
- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రావు

2





# కంటోన్మెంట్ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఈటలకు వినతి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 17:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అనేక సమస్యలు ఉన్నాయని తక్షణమే వాటిని పరిష్కరించాలని, తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధు సూదన్ రావు, ఎంపీ ఎమ్మెల్యేను కోరారు. సోమవారం నాడు మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ లకు స్థానిక టిడిపి నాయకులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి లో విలినం చేయాలని, గత తొమ్మిదేళ్ల నుంచి కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగడం లేదు అని, కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో తొలగించిన ఓట్లను తక్షణమే నమోదు చేయాలని, రోడ్లు, డ్రైనేజీ, వాటర్, వీధిలైట్లు ఇలా అనేక సమస్యలు ఉన్నాయని ఈటెల రాజేందర్ పార్లమెంట్ లో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే దశగా చూడాలని, ఇదే సమస్యలపై సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను కోరగా, ఎంపీ, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్టేట్ బిసి సెల్ జాయింట్ సెక్రెటరీ ప్రతాప్, సిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, చంద్రశేఖర్, సుదర్శన్, నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.ဝ

# శ్రీ గణేష్ అనే నేను..

- ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 17:**

శ్రీ గణేష్ అనే నేను.. ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఈనెల 20న కంటోన్మెంట్ శాసనసభ్యులుగా అసెంబ్లీలో ప్రమాణస్వీకార మహోత్సవానికి ముహూర్తం ఖరారు అయిందని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. ప్రమాణస్వీకారనికి హాజరుకావాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ బాబు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ లను కలిసి, 20 తారీకు నాడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావాలని కోరారు. హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఏకైక ఎమ్మెల్యే శ్రీ గణేష్ అని మంత్రులు రాజ్యసభ సభ్యులు శ్రీ గణేష్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంతోష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే

(మొదటిపేజీ తరువాయి..)

పరిష్కరించాలని కోరుతూ టీయూ డబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో పాటు పలు జిల్లాల్లో గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి జర్నలిస్టులను మోసం చేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. మాది మాటల ప్రభుత్వం కాదనీ, జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు.

**డిమాండ్లపై వినతి పత్రం అందజేత..**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు. ఈ మేరకు 26.05. 2023న జి.ఓ నెం. 147 ప్రకారం 23 ఎకరాల రెండు కుంటల భూమి. జర్నలిస్టులకు కేటాయిస్తూ జి.ఓ జారీ చేశారు. ఇందులో 8 ఎకరాల రెండు కుంటల భూమికి అధిక రేట్లు ఉన్నందున ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలి. జర్నలిస్టులందరికి 23 ఏకరాల ఇండ్ల స్థలాలుగా ఎకరాల భూమి ఇండ్ల స్థలాలుగా పంపిణి చేయాలి. 14 ఏకరాలు మాత్రమే కేటాయిస్తాము. మిగిలిన భూమిని తరువాత ఇస్తాం అని జర్నలిస్టులను మోసగించే పనిని అధికారులు చేస్తున్నారు. ఈ విధానాన్ని విరమించు కోవాలని అధికారులని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నిలిస్టులు అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలాని కోరుతున్నాము. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. లేదా కోత్త కార్డులు ఇవ్వాలి. జర్నిలిస్టుల బస్ పాసులను రెనువల్ చేయాలి. హెల్త్ కార్డులను పునరిద్దరించాలనీ, రైల్వే పాసులు పునరుద్దరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తివంచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, టెంజూ పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్ చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

కాప్రా మసీదులో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోంది అని దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం,ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఎల్లప్పుడూ మత సామరస్యం వెల్లివిరియాలన్నారు ఈ సందర్బంగా ముస్లిం సోదరి సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ %దీ=ూ% పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బద్రుద్దిన్, పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, రహీమ్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# పవిత్రమైన పండుగ బక్రీద్

- ఘనంగా బక్రీద్ వేడుకలు హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్
- వివిధ ఈద్గాల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 17:**

బక్రీద్ పండుగ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ముస్లిం సోదరుల ఆహ్వాన మేరకు వారి ఇంటికి వెళ్లి సోదర సోదరీమణుల బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... మీ అందరి మధ్యలో బక్రీద్ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షించించారు. ఈ కార్యక్రమంలో వహాబ్, నయీమ్, తోఫిక్, రఫిక్, షమ్మీ, నాజర్, ఉదయభాను, నరేష్, వినోద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 17:**

మిర్యాలగూడ నియోజకవర్గం ఆడవిదే వులపల్లి మండల పరిదిలోని జీలకరకుంట తండా గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త రమావత్ రూప్లా ప్రమాదవశాత్తు తేలు కాటు తో గత సంవత్సరం అక్టోబర్‌లో మృతి చెందారు. వారు బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల వారికీ మంజూరు అయిన బి.ఆర్.ఎస్ పార్టీ ప్రమాద భీమా 2లక్షల రూపాయల విలువగల చెక్కును మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, శాసన మండలి ఛైర్మన్ శ్రీ. గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి వారి కుటుంబీకులు అయిన రమావత్ విజయకు చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం పార్టీ కల్పించిందని పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద భీమా సదుపాయం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎం.పీ.పీ ధనావత్ బాలాజీ నాయక్, తాజా మాజీ సర్పంచ్ ఫకీర నాయక్, హుస్సేన్, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**(నేటి ఫోకస్‌న్యూస్) మాగి ముఖేష్,మధిర జూన్ 17:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్‌లో ఆదరణ సేవ ఫౌండేషన్‌లో మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ భరత్ విద్యా సంస్థల కరెస్పాండంట్ డైరెక్టర్ విద్యాలత వెంకట్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణ భోజనం అందజేసిన వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు విద్యాలత మేడంకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషన్

9963115303 నిస్సి



# యమహా డీజే షాప్‌ను తొలగించాలని బస్తీవాసుల డిమాండ్

- బోర్డు సీఈవో, డిసిపి, ఏసిపి కమిషనర్లకు వినతిపత్రం
- రాత్రి పడుకునే సమయంలో సౌండ్ పెడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు
- ఏమిటని అడిగిన బస్తి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న డీజే యజమాన్యం
- డిజె సౌండ్ ఓనర్ పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి
- లేనిపక్షంలో ఏ సంఘటన జరిగిన అధికారులదే పూర్తి బాధ్యత
- ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, దళిత రత్న అవార్డు గ్రహీత దుర్గా రవి కుమార్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 17:**






డిజె సౌండ్ తో చిన్న పిల్లలకు, పెద్దవాళ్ళకు, వచ్చి వెళ్లే వాహనాలకు ఎంతో ఇబ్బందికలిగిస్తున్న, డిజె సౌండ్ సిస్టం షాప్ ను అక్కడి నుంచి తొలగించి, యజమానులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, దళిత రత్న అవార్డు గ్రహీత దుర్గా రవి కుమార్, సంద్రపాటి నాగరాజు, సాయి రెడ్డి లు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మూడవ వార్డులోని, సుభాష్ నగర్ బాలంరాయిలోని ఫామ్ బి పట్టా ఇంటి నెంబర్ 3-15-229 లో డిజె సౌండ్ సిస్టం షాప్ ను నడిపిస్తున్న శ్రీనివాస్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, డిసిపి, ఏసిపి, కమిషనర్, బేగంపేట్ ఇన్స్పెక్టర్ లకు, స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... ఐదు సంవత్సరాల నుండి యమహా మ్యూజిక్ డీజే సిస్టం నడిపిస్తూ, రాత్రి పడుకునే సమయంలో సౌండ్ పెట్టి చిన్న పిల్ల నుండి పెద్దవారి వరకు సౌండ్ తో అంతరాయం కలిగిస్తూ, షాపు ముందు వాహనాలు నిలుపుతూ ట్రాఫిక్ జాబ్ చేస్తూ స్థానికులు ఎవరు చెప్పినా వినక పోగా, భయంబ్రతులకు గురి చేస్తున్నాడని, తక్షణమే అక్కడి నుంచి షాప్ ను తొలగించి అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. బోర్డు సీఈవో, డిసిపి, ఏసిపి, కమిషనర్ లు షాపు ఓనర్ పై చర్యలు తీసుకొని అక్కడినుంచి షాపు తొలగిస్తామని స్వామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, సురేష్, వేణు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి స్కందగిరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మర్రి

- ఉచిత హాస్పిటల్‌తో పేద ప్రజల ఆప్తుడు మర్రి రాజశేఖర్ రెడ్డి
- మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 17:**



మర్రి అరుంధతి హాస్పిటల్ పేదల దాత, విద్యాసంస్థల అధినేత, మల్కాజ్ గిరి నియోజకవర్గం శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను, బోయినపల్లి లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సికింద్రాబాద్ లోని స్కందగిరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల తో ఆశీర్వాదం పొందారు. మర్రి అభిమానులు కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, ఆరో వార్డు మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్ లు మాట్లాడుతూ... మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంతో స్నేహశీలీ అని, పేదల పట్ల ప్రేమ భావంతో ఉంటాడని, ప్రజా సేవలో నిత్యం పాల్గొంటూ పేదలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తూ, ఎన్నో సామాజిక సేవలు చేస్తున్నారని, మర్రి రాజశేఖర్ రెడ్డి ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రవీణ్ యాదవ్, రాజు యాదవ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.





## మిర్యాలగూడ పట్టణ చిన్న మసీద్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

- పట్టణము చిన్న మస్జిద్ కమిటీ అధ్యక్షులు శ్రీ.పాషా

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 17:**

బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు మరియు తిప్పన విజయ సింహా రెడ్డితో కలిసి శాసన మండలి ఛైర్మన్ శ్రీ. గుత్తా సుఖేందర్ రెడ్డి వారి స్వగృహమునకు వెళ్ళి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి వారు ఇచ్చిన విందు స్వీకరించారు. వారి వెంట నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, కౌన్సిలర్ ఇలియాస్, రహీమ్, రామకృష్ణ, సైదులు బాబు, సలీం, మస్జిద్ కమిటీ సభ్యులు, రామకృష్ణ, సైదులు బాబు, సలీం ఉన్నారు.







# మత్తు మాఫియాను అణచివేస్తాం..

■ బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క

**మరిపెడ (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 17:**
మరిపెడ మండలం లక్ష్మ తండా కు చెందిన బాధిత బాలిక కుటుంబాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క సోమవారం పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం బాలిక పై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన జరిగింది. ఈ రోజు బాధిత కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. కుటుం బానికి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బాలిక కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామి ఇచ్చారు. బాలిక మృతికి కారకులను కఠినంగా శిక్షిస్తామన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో గంజాయి,మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచి వేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అఘాయిత్యాలు జరగకుండా వాటి మూలాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అల్లా అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలలో వెలుగులు ఉండాలి

■ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 17:**
అలాహ్ అనుగ్రహంతో అందరి జీవితాల్లో ఆనందం ఉండాలని శాంతి వెల్లివిరియాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బక్రీద్ సందర్భంగా ముస్లీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి లో ముస్లీమ్ సోదరులు బక్రీద్ పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. వంద లాదిమంది ముస్లీములు ఊరేగింపుగా పెన్షన్ లైన్ ఈద్గా వద్దకు చేరుకొని సా మూహిక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పురష్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బోయినపల్లి అంబెద్కర్ చౌరస్తాలో ముస్లీమ్ సోదరులను ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిరాజ్, షకీబ్ హుస్సేన్, చోటు, మౌల, ఆజాం, ముక్తార్, కంపెల్లి శ్రీకాంత్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు కాపాడండి మహాప్రభో..

■ సర్వీస్ రోడ్డు నిర్మించండి ప్రజా ప్రతినిధులారా

**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి జూన్ 17:** మా ప్రాణాలు కాపాడండి మహాప్రబో అని అరణ్య రోదనను వివరిస్తుంటే ఆ గ్రామ ప్రజల ఆర్తనాధానాలు వింటుంటే ఏ నాయకుడికైనా మనసు కరిగి పోవాల్సిందే,అది ఎక్కడో కాదు నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ప్రజల ఆర్తనాదాలు ఇవి నార్కెట్ పల్లి -అద్దంకి జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలకు గురి అయ్యి ఇంటి పెద్దలను మరియు వయసుకు వచ్చిన కొడుకులను పోగొట్టుకున్నటువంటి ఇంటి కుటుంబ సభ్యుల మాటలు ఇవి. తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలను కలిపేటటువంటి ఈ రహదారి తరచూ రక్తసిక్తమైతుండడంతో గ్రామ ప్రజలు నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కానీ హామీలకే పరిమితమైతున్నారు కానీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆలోచన కూడా గెలిచినటువంటి ప్రజా ప్రతినిధులకు ప్రజల విన్ననాలను మరుగున పెడుతున్నారు ఆదివారం జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో వేములపల్లి మండల కేంద్రానికి సంబంధించిన ఎన్ఎస్పి క్యాంపు వాస్తవ్యురాలు మల్లి కంటి కలమ్మ నడుచుకుంటూ రోడ్డు వెంబడి నడుస్తూ వస్తున్నటువంటి ఆ అమాయకురాలు యముడు రూపంలో వచ్చినటువంటి టాటా ఏసీ డి కొనడంతో ప్రాణాలు కోల్పోవడం జరిగింది దీనితో ఆగ్రహ వేషాలకు లోనైనటువంటి గ్రామ ప్రజలు రహదారిపై గంటల తరబడి రాస్తారోకో నిర్వహించారు రాస్తారోకో చేస్తున్నటువంటి ప్రాంతానికి రోడ్డుకు సంబంధించినటువంటి అధికారులు ఏ ఒక్కరు రాకపోవడం గమనార్హం. రహదారి విస్తరణలో వందలాది ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోరా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇకనైనా కానీ గెలిచినటువంటి ప్రజాప్రతినిధులు ఊరిలో సర్వీస్ రోడ్డు ప్రనులు త్వరతిగదిన ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామ ప్రజలు విన్నవించుకుంటున్నారు.



# ఐక్యమత్యానికి ప్రతీక బక్రీద్

■ నాచారం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మేడల మల్లికార్జున్ గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** నాచారం డివిజన్ పరిధిలో ఉన్న ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మేడల మల్లికార్జున్ గౌడ్ ఐక్యమత్యానికి ప్రతీక బక్రీద్ అని దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు ధర్మం న్యాయం సత్యం త్యాగం సహనం పరోపకారం అలవర్చుకోవాలని ఆయురారోగ్య సుఖ సంతోషాలతో దీవించాలని అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.





# దేశ రక్షణలో ఆర్మీ జవాన్ల పాత్ర ఎంతో గణనీయమైంది

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూన్ 17**
ఎముకలు కొరికే చలిలో కంటిమీద కునుకే లేకుండా రాత్రింబవళ్లు అను నిత్యం దేశ రక్షణ కొరకు సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్ల పాత్ర ఎంతో ఘన నియమైం దని ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి, మాజీ సర్పంచ్ కడియం యాకయ్య అన్నారు.. అంతేకాకుండా దేశ రక్షణకై, జాతీయ సమగ్రతను కాపాడేందుకు కన్న తల్లిదండ్రులను, భార్య పిల్లల ను వదిలి దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్న ఆర్మీ జవాన్ల సేవలు కూడ మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా వారు మండ ల పరిధిలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాల కులస్తుడైన కిన్నెర ( ఇస్లాంపూర్) యాకయ్య కుమా రుడైన కిన్నెర నరేందర్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన సంద ర్భంగా సోమవారం అమ్మాపురం గ్రామంలో బీబీజే సంక్షేమ సంఘం, బి బి జె హిందూ సేవా సమితిల సంయుక్త ఆధ్వ ర్యంలో స్థానిక బేడ బుడగ జంగాల హాల్లో పూలమాలవేసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. నిరుపేద బేడ బుడగ జంగాల కుటుంబంలో పుట్టి దేశం కోసం సేవ చేసేందుకు ఆర్మీ ఉద్యోగాన్ని ఎంచుకోవడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా నేటి యువత వైట్ కలర్ ఉద్యోగాలను ఎంచుకుంటున్నారని ఇది మనకు మంచి ది కాదని మన ఉనికికే ప్రమాదమనే విషయం మరు వకూడ దని దేశం కోసం దేశ రక్షణకై ఆర్మీ ఉద్యోగాన్ని ఎంచుకునేం దుకు నేటి యువత ముందుకు రావాలని కోరారు. అమ్మాపు రం గ్రామ స్థానికులు కూడ ఆర్మీ ఉద్యోగా న్ని సాధించిన నరేందర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సినీ నటులు కిన్నర యాదగిరి, శాట్ అద్యక్షులు తీగల కృష్ణారెడ్డి, ముద్దం వీరారెడ్డి, కిన్నెర తులసీరామ్, గం ధం వెంకన్న, కడెం వెంకటేశ్వర్లు, కళ్యాణి సైదులు, గంధం శ్రీరాములు, సిరిపాటి రామదాసు, కడెం రమేష్, చార్ల శంక రి, సభ్యులు కిన్నర శివాజీ, సిరిపాటి వెంకటేష్, సిరిపాటి విశాల్, కళ్యాణి శ్రీనివాస్, కిన్నెర రాజ్ కుమార్, సిరిపాటి రాజేంద్ర, పస్తం శ్రీనివాస్, కిన్నెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేముల మారయ్య

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** ప్రజా నాయకుడు మల్కాజ్గిరి అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకె అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశా రు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

